**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 09 జూలై, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని కోరుతూ...**

**అయ్యా!**

ఈ నెల 11వ తేది నుండి మున్సిపల్ జెఎసి జరుపతలపెట్టిన నిరవధిక సమ్మెను నివారించేందుకు తమరు తక్షణమే జోక్యంచేసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

మున్సిపల్‌కార్మికులు హెల్త్ అలవెన్స్‌బకాయిలు, సమానపనికి సమానవేతనం, పర్మినెంట్, ఆప్కాస్ ద్వారా ఎదురౌతున్న సమస్యలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యుటీ, పెన్షన్, పట్టణాల విస్తరణ మేరకు సిబ్బందిపెంపు తదితర న్యాయమైన సమస్యలపై ఆందోళన చేస్తున్నారు. జూలై 11వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు.

పట్టణాల పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణం పరిరక్షణలో ముఖ్యమైన పాత్రను మున్సిపల్ కార్మికులు పోషిస్తున్నారు. ఇతరులెవ్వరూ చేయలేని పనులను, విషకాలుష్యంలో నిత్యం ప్రాణాలకు తెగించి పనిచేసున్నారు. అటువంటి కార్మికుల న్యాయమైన సమస్యలపట్ల నిర్లక్ష్యభావం తగదు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా అమలు జరపలేదు. మున్సిపల్‌కార్మికుల సమ్మెవల్ల ప్రజానీకానికి అసౌకర్యం కలిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది. అంతేగాక మరోవైపు వర్షాలుకూడా తోడవుతున్నందువలన మరింత కాలుష్యం పెరిగే అవకాశం ఉంది. ఈస్థితిలో మున్సిపల్ కార్మికులసమ్మెతో ప్రజలకు మరింత ఇబ్బందికరంగా పరిణమించే అవకాశాలున్నాయి.

కావున ఈ నెల 11వ తేది నుండి మున్సిపల్ జెఎసి జరుపతలపెట్టిన నిరవధిక సమ్మెను నివారించేందుకు తమరు తక్షణమే జోక్యంచేసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి